శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## పొగాకు బోర్డు మరమ్మత్తుల పనులను పరిశీలించిన అధికారులు



**మర్రిపాడు ,జనవరి9,ప్రభాతవార్త :** మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను మంగళవారం పొగాకు బోర్డ్ సెక్రటరీ వేణుగోపాల్ , రీజనల్ మేనేజర్ లక్ష్మణ్‌రావులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను పొగాకు వేలం కేంద్రంలో ఏర్పాటు చేస్తుందని పొగాకు రైతుల అభివృద్ధికి అన్ని విధాల సహాయ పడుతుందన్నారు. పొగాకు పంట క్యూరింగ్‌ను పరిశీలించి పొగాకు రైతులకు సూచనలు చేశారు. పొగాకు పంటలో సిటిఆర్ఐ సిఫార్స్ చేసిన మందులను తగిన మోతాదారు మేరకే ఉపయోగించాలని, పక్వానికి వచ్చిన ఆకును మాత్రమే రెల్చవలెనని ఆకు అల్లేటప్పుడు తప్పకుండా తార్పాలిన్ పట్టలను వేయాలని , క్యూరింగ్ చేసేటప్పుడు తప్పకుండా క్యూరో మీటర్‌ని వాడాలని , బ్యారన్ లో ఎక్కువ కర్రలు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రసాయన ఎరువులను వీలైనంత తగ్గించుకొని పచ్చిరొట్ట , పశువుల ఎరువులను వాడాలని, రైతులకు ఎచ్‌డిపిఇ లింక్ పైపులనుసబ్సిడీతో అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్, బోర్డ్ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులకు ఓటమి భయం పట్టుకుంది



**నెల్లూరు,జనవరి9 ప్రభాతవార్త-విద్య** తెలుగుదేశం,జనసేన పార్టీల కలయికకు ప్రజలనుండి విశేష ఆదరణ లభిస్తుందని, దీనిని చూసి వైకాపా నాయకులకు ఓటమి భయం పట్టుకుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి పేర్కొన్నారు. జనం కోసం జనసేన, భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాల్లో భాగంగా ఆయన మంగళవారం నగరంలోని స్థానిక 54వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డి కాలనీ, తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మనుక్రాంత్‌చెన్నారెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు మనుగడ సాగించలేకున్నారన్నారు. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా ఈ ప్రభుత్వాన్ని గద్దె దంచేయ్యాలా అని ఎదురుచూస్తున్నారని తెలిపారు. స్థానికంగా వెంకటేశ్వరపురంలో సైడు కాలువల నుండి దుర్గంధం వెదజెల్లుతుందని, ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయిందన్నారు. ఇంత ఇబ్బందులు స్థానికులు అనుభవిస్తున్న అధికారులు ఇటువైపు చూడకపోవటం దారుణమన్నారు. వైకాపా అహంపూరిత పాలనకు చెరమగీతం చెప్పి తమ ఉమ్మడి అభ్యర్ధులను భారీ మెజారిటితో గెలిపుంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, నాయకులు ఆలియా, తెలుగుదేశం నాయకులు జహీర్, జనసేన నాయకులు సుల్తాన్‌బాషా, శ్రీనివాస్, అజయ్,శ్రీధర్, రేణుక, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

**నెల్లూరు,జనవరి9 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు 1 డిపో పరిధిలోని ప్రయాణీకుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నేడు సాయంత్రం 4 గంటలనుండి 5 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఏపిఎస్ ఆర్టీసీ నెల్లూరు 1 డిపో డిఎం మురళీకృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రయాణీకులు 9959225641 నెంబర్‌కు కాల్‌చేసి వారి సలహాలు, ఫిర్యాదులను తమ దృష్టికి తీసుకురావచ్చున్నారు.

## ఎస్ఎస్‌పీ పోర్టల్ బయోమెట్రిక్ అథెంటికేషన్ ఈనెల 15లోపు నమోదు చేసుకోవాలి

**నెల్లూరు టౌన్, జనవరి 9, ప్రభాతవార్త**



జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న బీసీ, ఓబీసీ, డీఎన్‌టీ అభ్యర్థులు ఉపకార వేతనం కోసం ఆయా కళాశాలల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్ఎస్పీ పోర్టల్ బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ ఈనెల 15వ తేదీ లోపల నమోదు చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన బీసీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో చేసుకునేందుకు టెక్నికల్ అసిస్టెంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు నమోదు చేసుకుని పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ త్వరితగతిన బయోమెట్రిక్ ఎడ్యుకేషన్ నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆధార్, ఆయా పాఠశాలల, కళాశాలల బ్యాంకు అకౌంట్ పుస్తకంతో పాటు అకౌంట్‌కు లింక్ అయిన ఉన్న ఫోన్ నెంబరుతో వన్ఎస్‌పీ పోర్టల్ బయోమెట్రిక్ అథెంటికేషన్ నమోదు కేంద్రానికి తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మంగళవారం ఎన్ఎస్‌పీ పోర్టల్ బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ నమోదు పక్రియను ఆయన పర్యవేక్షించారు. పూర్తి సమాచారం తెలుసుకునేందుకు 9381326442 మొబైల్ నెంబరుకు సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ పర్యవేక్షకులు ఎం.శ్యాంసన్, టెక్నికల్ అసిస్టెంట్ హుస్సేన్ పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ తక్షణ సహాయ సామాగ్రి పంపిణీ



**కావలి,జనవరి 9 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు మంగళవారం కావలి రెడ్‌క్రాస్ తక్షణ సహాయ సామాగ్రిని అందజేసింది. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడారు. కావలి తహశీల్దార్ మాధవరెడ్డి సూచనల మేరకు అగ్నిప్రమాద బాధితులు దాసరి సుజాత, దాసరి పోలమ్మ, జగన్నాథం శారద, పట్టా కోటేశ్వరి కుటుంబాలకు తక్షణ సహాయం చేయడం జరిగిందన్నారు. వంటపాత్రలు, సబ్బులు, నూనెలు తదితర వాటితో కూడిన హైజిన్ కిట్లను అందజేయడం జరిగిందన్నారు. విపత్తులు సంభవించిన వెంటనే రెడ్‌క్రాస్‌కు సమాచారం ఇస్తే బాధితులకు అండగా వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతం బాబుల్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, ప్రమోద్, పద్మావతి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి9,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 2024వ సంవత్సరానికి సంబంధించి ఓటర్ల లిస్ట్ డ్రాఫ్ట్ రోల్,రేషన్‌లైజేషన్ వంటి అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ వికాస్‌మర్మత్ సమావేశాన్ని నిర్వహించారు.కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం జరిగిన ఈ సమావేశంలో వివిధ రకాల రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల విభాగం అధికారులు దేవీకుమారి,శ్రీనివాసులు,దద్దోలు చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణాళికకు శిక్షణ తరగతులు



**నెల్లూరు అర్బన్,జనవరి9,ప్రభాతవార్త** జిల్లా పరిషత్ నూతన కార్యాలయంలో డీపీఓ సుస్మితరెడ్డి ఆధ్యక్షతన గ్రామపంచాయతీ జిపిడిపి, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికకు సిద్ధం చేయడం కోసం జిల్లాలోని ఎంపీడీవోలు, ఈ వోపీఆర్టీలు,జిల్లా పంచాయతీ స్యక ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.జడ్‌పీ సమావేశ మందిరంలో మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 37మండలాల నుంచి మండల అధికారులు హాజరైయ్యారు.రెండు రోజులపాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.

# కనుమరుగైపోతున్న దేవరతిప్పకొండ





**సైదాపురం, జనవరి 9, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలో మైనింగ్ మాఫియా రెచ్చిపోతూ ఎక్కడ పడితే అక్కడ ప్రభుత్వ భూముల్లో యధేచ్ఛగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారు. వీళ్ళని అడిగిన వారు లేకపోవడంతో సాక్షాత్తు రెవెన్యూ కార్యాలయం వెనుక ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో, దేవరతిప్ప ప్రాంతాల్లో అధికారుల సాక్షిగా అక్రమ తెల్లరాయి తవ్వకాలు పట్టపగలే నిర్వహిస్తున్న కనీసం రెవెన్యూ అధికారులు గాని, మైనింగ్ అధికారులు గాని అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో మైనింగ్ మాఫియాకు అధికారులంటే భయం కూడా లేకుండా బరితెగిస్తూ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారు. స్థానిక అధికార పార్టీకి కొంత మంది నాయకుల అండదండలు వీరికి పుష్కలంగా ఉండటంతో అధికారులను సైతం లెక్కచేయకుండా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారంటూ ప్రజల్లో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోనే అధికారుల సాక్షిగా ఇలా బరితెగించి తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తుంటే గ్రామీణ ప్రాంతాల్లో ఏ విధంగా అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయోనని ప్రజల్లో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న దేవరతిప్ప ప్రాంతంలో యధేచ్ఛగా సుమారు పది యంత్రాలు రాత్రి, పగలు తేడా లేకుండా తెల్లరాయిని వెలికితీసి ఆ ప్రాంతమంతా గుంతలమయంగా చేయడంతో ప్రజలు అక్కడికి వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతంలో ఎక్కువగా గిరిజనులు నివాసముండటంతో వారి గోడను సైతం పట్టించుకోకుండా తవ్వకాలు సాగిస్తున్నారు. దీంతో గిరిజనులకు ఎవరికి చెప్పాలోఅర్థం కాక అటు అధికారులు పట్టించుకోకపోవడంతో నాయకుల దగ్గరికి వెళ్తే వారి అండదండలతోనే తవ్వకాలు సాగిస్తుండటంతో ఎవరికి చెప్పాలో తెలియక తమ గోడు పట్టించుకోండంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ప్రశాంతంగా అందంగా ఉన్న దేవరతిప్ప కొండ కనుమరుగై పోయే విధంగా మొత్తం ఆ ప్రాంత మంతా గుంతలమయంగా తవ్వకాలు నిర్వహించడంతో అక్కడికి వెళ్లాలంటే ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని స్థానిక గిరిజనులు, మూగజీవులను మోపే కాపరులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన ప్రయోజనం లేదని, ఉన్నతాధికారులు పట్టించుకొని మా ప్రాంతాన్ని రక్షించాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి యంత్రాలతో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కుల,మత రహిత సమాజ నిర్మాణానికి అంబేద్కర్ కృషి

**నెల్లూరు కార్పొరేషన్,జనవరి9,ప్రభాతవార్త** ప్రతి భారతీయుని గుండెలో భారత రాజ్యాంగ నిర్మాత,గొప్ప మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ది చెరగని ముద్రని నెల్లూరు నగర మేయర్ స్రవంతి పేర్కొన్నారు.తొలుత బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ సందర్భంగా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై జిల్లా అధికారులు,విద్యావేత్తలు,ప్రముఖులు సంతకాలు చేశారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.మంగళవారం ఉదయం నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో సామాజిక సమతా సంకల్ప కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం,నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ నెల 19న విజయవాడ స్వరాజ్ మైధానంలో 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్న నేపథ్యంలో రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో అంబేద్కర్ స్ఫూర్తిని చాటేలా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ తనకు హక్కు కల్పిస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనకు మేయర్‌గా అవకాశం కల్పించారని,అణగారిన జాతులవారు ఉద్యోగం,రాజకీయ రంగాల్లో రాణించేలా రాజ్యాంగంలో హక్కులు కల్పించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని



కొనియాడారు.అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ గ్రామ పరిపాలన సాకారం చేస్తూ సచివాలయాలు,వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు రిజర్వేషన్ అమలు చేసి నామినేటెడ్ పదవులు కల్పించి సీఎం సామాజిక సాధికారతకు పెద్దపీట వేశారన్నారు.

**గొప్ప దార్శనీకుడు డా.బిఆర్ అంబేద్కర్:-**

జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అందబేద్కర్ అని,ఆయనను స్మరిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం ఇందులో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.ఎంతో ముందు చూపుతో భారతదేశానికి అతిపెద్ద,దృఢమైన రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం,స్వేచ్ఛ.న్యాయం,సాభ్రాతృత్వం వంటి హక్కులు ప్రసాదించి పౌరుల ప్రమాణాలు మెరుగుపరిచిన గొప్ప దార్శనీకుడు అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రస్తుత స్థితి,భారతదేశ రాజ్యాంగ,సమాజిక న్యాయం సాధించడంలో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు?పరిష్కారాలు సమీకరించు,పోరాడు అనే నినాదంపై విశ్లేషణ వంటి అంశాలపై పలువురు వ్యక్తులు క్లుప్తంగా ప్రసంగాల ద్వారా విద్యార్థులకు వివరించారు.

**సమాజ నిర్మాణం కోసం జీవితాన్ని త్యాగం చేశారు:**

కమిషనర్ వికాస్‌మర్మత్ మాట్లాడుతూ మత,కుల రహిత సమాజ నిర్మాణం కోంస జీవితాన్ని త్యాగం చేశారని,1920నుంచి మహాత్మా గాంధీ తరువాత దేశంలో ఎక్కువగా అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటయ్యాయని,అనేక పుస్తకాలు అంబేద్కర్‌పై వెలువడ్డాయంటేనే ఆ మహనీయుడు సమాజాన్ని ఎలా ప్రభావితం చేశారో అర్థమవుతుందన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ద్వారానే ఆర్థిక అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్మిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు.విద్య,ప్రజారోగ్యం,స్వేచ్ఛ, సమానత్వం,భావజాలం సామజంలో మెండుగా ఉండాలని రాజ్యాగంలో అనేక ఆర్టికల్స్‌ను పొందుపరిచిన గొప్ప వ్యక్తి దార్శనీకుడు అంబేద్కర్ అని,ఆయన చూసిన చూపిన సన్మార్గంలో పయనిస్తూ సమసమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు.....**

అంబేద్కర్ స్ఫూర్తిని దశదిశాల చాటడం,భవిష్యత్తు తరాలకు దిక్సూచిలా దేశంలోనే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడం పట్లముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిఆరు.విజయవాడలో ఏ వైపు చూసినా అంబేద్కర్ కనిపించేలా, ఆయన స్ఫూర్తి భవిష్యత్ తరాలకు తెలిసేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి,జడ్పీ సీఈవో చిరంజీవి,అడిషనల్ కమిషనర్ శర్మద,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,డిఇవో గంగాభవాని, ఐటిడిఎపీవో మందారాణి,టిపిఆర్‌వో ప్రసాద్,వక్తులు ప్రొఫెసర్ సునిత,లతీఫ్ కుట్టి,డాక్టర్ కిరణ్,స్వర్ణ వెంకయ్య,పులి చెంచయ్య,బి.ఆర్ అంబేద్కర్,కె.ఎలిషా కుమార్, బద్దెపూడి రవీంద్ర, మస్తానయ్య, సుబ్రమణి,కుడుముల సుబ్బారావు, బాలకృష్ణ,కృష్ణప్రసాద్,బాలచెన్నయ్య,సుబ్బయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు టిడిపి, జనసేన తోనే



**ముత్తుకూరు,జనవరి9,ప్రభాతవార్త** రాష్ట్ర భవిష్యత్తు టిడిపి,జనసేన తోనే అని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.మంగళవారం ముత్తుకూరు మండలంలోని పంటపాలెం పంచాయతీలో మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి నివాసం వద్ద బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంతో 6,7క్లస్టర్లోని క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జిలతో సమీక్ష నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ మినీ మ్యానిఫెస్టోలో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రతిఇంటికి తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జిలదేనని సోమిరెడ్డి అన్నారు.మండలంలో ఉన్న ప్రతిబూత్ నందు రోజుకు 40రిజిస్ట్రేషన్లు బాట్ యాప్‌లో నమోదు చేయాలని దిశానిర్ధేశం చేశారు. అనంతరం బలిజపాలెంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు.రాబోయేది టిడిపి,జనసేన ప్రభుత్వమేనని ఎక్కిడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారన్నారు.ప్రజలను నమ్మించేందుకు వైసీపీ నాయకులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.బాబు వస్తేనే భవిష్యత్తు గ్యారంటీ అని అందరూ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా బాబును సీఎంను చేద్దాం అనే నినాదంతో ఉన్నారన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో ఓడినా,గెలిచినా నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పాటు పడతానని ఆయన అన్నారు.జగనన్న భూహక్కు పథకంలో చాలా అవినీతి జరిగిందని,అర్హులైన వారికి పట్టాలు ఇస్తూ బాగుండని ఆయన అన్నారు.అధికారులు కూడా సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. బొమ్మి సురేంద్ర,సురేష్‌రెడ్డి,పల్లంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మునిరెడ్డి,మల్లికార్జున యాదవ్,మైనార్టీ నాయకులు, ఆలిముత్తు,అక్కయ్యగారి ఏడుకొండలు,స్థానికులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరు పోలేరమ్మ ఉత్సవం



**అల్లూరు, జనవరి 9 ప్రభాతవార్త** అల్లూరు గ్రామదేవత శ్రీ పోలేరమ్మ ఉత్సవాన్ని ఎంతో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఆలయాన్ని విశేష పూల అలంకరణతో తీర్చిదిద్దారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజాస్వామి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఉదయం పోలేరమ్మ అమ్మవారికి మేలుకోలుపు, ప్రత్యేక అభిషేకాలు అనంతరం బంగారు ఆభరణాలతో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. అమ్మవారి గ్రామ పూజా కార్యక్రమాన్ని అమ్మవారి ఆచారి సద్ది కార్యక్రమాన్ని మహిళలు పసుపు చీరలు ధరించి ఆచార సంప్రదాయాలు పాటిస్తూ సద్ది కొండలను నెత్తిన పెట్టుకొని అల్లూరుపేట సత్రం నుండి ఊరేగింపుగా పోలేరమ్మ ఆలయానికి చేరుకొని సద్ది నివేదన సమర్పించారు. పోతురాజు దగ్గర



అమ్మవారి సలిపిండి, పానకలు, కళుగోళ్ళమ్మ అమ్మవారికి గ్రామ పల్లకీ సేవ, అమ్మవారి సాంప్రదాయ యాదవరాజుల గంగపెట్టె, వీరతాళ్ళు, అరుంధతీయుల కత్తి ఆచారంతో ఉత్సవం మొదలు కాగా సాయంత్రం వేళ అల్లూరుపేట పురవీధుల్లో విశేష దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆచార సాంప్రదాయలు పాటిస్తూ అల్లూరుపేటలో జరుగుతున్న పోలేరమ్మ ఉత్సవానికి అల్లూరులో పుట్టి పెరిగి ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు, రాష్ట్రం, జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేయడంతో పండుగ వాతావరణం నెలకొనింది. వేల సంఖ్యలో విచ్చేసిన భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ యంత్రాంగం బందోబస్తు ఏర్పాటు చేసింది. అర్ధరాత్రి అమ్మవారి గ్రామోత్సవాన్ని విశేష పూల అలంకరణ, మంగళవాయిద్యాలు, బాణాసంచా మధ్య నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ మేడా రామకృష్ణారెడ్డి, కార్యనిర్వాహకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, దేవస్థాన ఇవో చిట్టిబాబులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాజకీయ నాయకులు, శాసనసభ్యులు, ఎంపిలు, అధికారులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## గడ్డి మందు తాగి యువకుడు మృతి

**సైదాపురం, జనవరి 9, ప్రభాతవార్త** :మండల పరిధిలోని చాగణం గ్రామానికి చెందిన బూదూరు చెంచయ్య(24) అనే యువకుడు సోమవారం గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన నెలకొంది. పోలీసుల వివరాల మేరకు బూదూరు చెంచయ్య కుటుంబ కలహాల నేపథ్యంలో సోమవారం గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, దీంతో చికిత్స నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సోమవారం రాత్రే మృతి చెందాడని తెలిపారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్లా వాసు తెలిపారు.

## నేడు నెల్లూరు టౌన్ హాల్‌లో నైతిక పదాలు(నానీలు) పుస్తకావిష్కరణ

**నెల్లూరు(విద్య), జనవరి 9, ప్రభాతవార్త** : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన కవి, రచయిత విశ్రాంత ఉపాధ్యాయులు తిప్పావఝుల నరసింహమూర్తి రచించిన నైతిక పదాలు(నానీలు) పుస్తకావిష్కరణ ఈనెల 10వ తేదీన బుధవారం ఉదయం 10గంటలకు నగరంలోని నెల్లూరు టౌన్ హాల్ వెస్ట్ రీడింగ్ రూము నందు జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. పెన్నా రచయితల సంఘం మంగళవారం తెలిపారు. ఈ సంఘం నిర్వహించే సభకు ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ అధ్యక్షత వహిస్తారు. పుస్తకావిష్కరణను పద్మకళాపరిషత్ అధ్యక్షులు మెట్టు రామచంద్ర ప్రసాద్ పుస్తకావిష్కరణ చేస్తారని అన్నారు. పుస్తక సమీక్షను అవ్వారు శ్రీధర్‌బాబుచే జరుపబడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయం 10గంటలకు నానీల కవిసమ్మేళనం ఏర్పాటు చేయడమైందని ఈ కార్యక్రమంలో పాల్గొనే కవులందరికి మెమెంటోలు బహుకరించడం జరుగుతుందన్నారు. పుస్తకావిష్కరణ సభకు పెద్ద ఎత్తున రచయితల కవులు హాజరై విజయవంతం చేయాల్సిందిగా పెన్నా రచయితల సంఘం మరియు కవి, రచయిత తిప్పావఝుల నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు.

## అమరావతి స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పొదలకూరు జనవరి 9 ప్రభాతవార్త** : పొదలకూరు పట్టణంలోని అమరావతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు కోలహలంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో బోగి మంటలు వేసి , విద్యార్థులకు బోగి పళ్ళు పోసి ఉపాధ్యాయులు దీవించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కె. సురేష్ మాట్లాడుతు సంక్రాంతి అంటేనే మన పల్లెటూర్లు గుర్తుకు వస్తాయని, పిల్లలు, పెద్దలు చుట్టాల రాకతో సందడి వాతావరణం నెలకొంటుందని అన్నారు. సంక్రాంతికి ప్రతి ఇంట్లో పిండి వంటలు చేసి తమ ఆత్మీయులకు పంచుతారని అన్నారు. కోలాటాలు, గొబ్బియలు, హరిదాసు గీతాలు, గంగిరెద్దుల నృత్యాలు, కళారూపాయాలు కనిపిస్తాయని అన్నారు. సంక్రాంతి అంటేనే సంబరాలు అని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు బోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతను గురించి విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్ప పాదయాత్ర కు ఐదేళ్ళు పూర్తి



**మనుబోలు, జనవరి 9, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన మనుబోలు వైఎస్సార్ బొమ్మ వద్ద కొదండరామాపురం వైఎస్సార్ విగ్రహం వద్ద మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ముగించి నేటితో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో తీపి జ్ఞాపకాన్ని నెమరువేసుకుంటూ వైకాపా నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆనాడు ప్రతి పక్షనాయకుడుగా పాదయాత్ర పూర్తి చేసి నేటితో ఐదు సంవత్సరాలు పూర్తి అయ్యిందని చెప్పారు. ఈ సందర్భంగా నెట్ క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మళ్ళీ వైకాపా ప్రభుత్వం వచ్చి రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో జగన్‌మోహన్‌రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి అవుతాడాని ఆకాక్షించారు. యువనేత ముంగర రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయమంత్రివర్యులు కాకాని గోవర్దన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గాన్ని సంక్షేమం, అభివృద్ధి కార్యాక్రమాలతో తీర్చిదిద్దాడని, మళ్ళి కాకాని గెలుస్తారనీ, ముఖ్యమంత్రి గా జగన్‌మోహన్‌రెడ్డి అవుతారనీ రవీందర్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమములో బిసి నాయకులు ఇద్దంటి రమణయ్య, కోసూరు కోటేశ్వర్ గౌడ్, దాసరి ప్రభాకర్ గౌడ్, దువ్వూరు వెంకటరమణారెడ్డి , చలగల దశయ్య, డి. గిరి, సుబ్రమణ్యం, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పనులను వేగవంతంగా పూర్తి చేయండి



**వరికుంటపాడు, జనవరి 9, ప్రభాతవార్త** : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరుగుతున్న రిపేర్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ డీఈఈ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో జరుగుతున్న రిపేర్ పనులను పరిశీలించారు. అలాగే తిమ్మారెడ్డిపల్లిలో జరుగుతున్న వైఎస్సా ఆర్ హెల్త్ సెంటర్ పనులను, విరువూరు, కృష్ణంరాజుపల్లి, యర్రంరెడ్డిపల్లి లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ల ను పరిశీలించారు. సీసీ రోడ్లకు తగిన మోతాదులో నీరు పట్టాలనీ కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమములో ఎఈ నందకిషోర్, సిబ్బంది రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్‌ను ప్రధానం చేయడం ఎంతో సంతోషం

**కావలి, జనవరి 9 ప్రభాతవార్త** : శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ తనకు డాక్టరేట్‌ను ప్రధానం చేయడం ఎంతో ఆనందంగా వుందని డాక్టర్ కాకాని మాల్యాద్రి తెలిపారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫైనాన్సింగ్ ఆఫ్ వీకర్ సెక్షన్‌లో డాక్టరేట్ లభించిందన్నారు. ఎంకాం, ఎంబిఏ, పిహెచ్‌డి చేసి వున్నానని అందులో భాగంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ తిరుపతి వారి ఆధ్వర్యంలో కామర్స్ డిపార్ట్‌మెంట్‌లో చేసిన పరిశోధనలో తనకు డాక్టరేట్ లభించిందన్నారు. జలదంకి మండలం అన్నవరం గ్రామానికి




చెందిన తాను చిన్న వయసు నుంచే కష్టపడి ఉన్నత విద్యనభ్యసించానన్నారు. గత 15 సంవత్సరాలుగా పినాకిని ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా నిరుద్యోగులకు ప్రభుత్వ కార్యాలయాలలో వందలాది మందికి ఉపాధి కల్పించానన్నారు. కరోనా సమయంలో కాకాని మాల్యాద్రి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య సేవలు, వలస కార్మికులకు భోజన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఆనాటి జిల్లా కలెక్టర్ నుండి బెస్ట్ ఎన్జీవో అవార్డును కూడా అందుకున్నానన్నారు. తనకు డాక్టరేట్ లభించిన స్ఫూర్తితో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. నిరుద్యోగులకు కాంపిటేటివ్‌కు ఎగ్జామ్స్‌కు కావాల్సిన స్టడీ మెటీరియల్‌ను కూడా తన ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందిస్తానన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న మాలాంటి యువకులను రాజకీయ పార్టీలుగా గుర్తించి ప్రోత్సహిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రజలకు మరింత సేవ చేసేందుకు సిద్ధంగా వున్నామని ఆయన తెలిపారు.

## మండలస్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు



**వింజమూరు, జనవరి9, ప్రభాతవార్త** : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలు మండలస్థాయిలో బుధవారం ప్రారంభం అవుతాయని ఎంపీడీవో ఎం. రాజేష్‌బాబు తెలిపారు. మండలస్థాయిలో కబడ్డీ బాలబాలికలకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బ్యాట్మెంటన్ అగ్నిమాపక కేంద్రం క్రీడాప్రాంగణంలో నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు హాజరు కావాలని ఆయన కోరారు.

## నందిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష



**దుత్తలూరు, జనవరి9, ప్రభాతవార్త** : దుత్తలూరు మండలకేంద్రంలోని నందిపాడు సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు జరిగింది. పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర డాక్టర్ అయూబ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని దృష్టితో ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందని ఇప్పటికే నందిపాడు సచివాలయ పరిధిలో 340మంది ప్రజలకు వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి స్పెషలిస్ట్ డాక్టర్లచే చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అన్నపురెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓల అవగాహన సదస్సు

**దుత్తలూరు, జనవరి9, ప్రభాతవార్త** :దుత్తలూరు మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రాబోతున్న ఎన్ని కలను దృష్టిలో పెట్టుకుని ఎలక్షన్ కమీషన్ ఈ వి యం ను ఎలా ఉపయోగించాలి, అనే దానిపై బిఎల్‌ఓలకు, ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రాబోతున్న సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే ఎలక్షన్‌కమీషన్ ఆదేశాలతో ఈవీఎంల పనితీరుపై బిఎల్ ఒక అవగాహన కల్పించడమే కాకుండా, వాటిని ఎలా ఉపయోగించాలో తెలియజేశామని, బిఎల్‌ఓలు వారి పరిధిలో ఉన్న ఓటర్లకు ఈ వి యం లను ఎలా ఉపయోగించాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హర్షద్, సీనియర్ అసిస్టెంట్ గులాం, అబి. ఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## దుత్తలూరు సెంటర్ పోలీస్‌స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డుప్రమాదం



**దుత్తలూరు, జనవరి9, ప్రభాతవార్త** : పామూరు నుడి బద్వేల్‌కి వెళ్తున్న కారు దుత్తలూరు సెంటర్‌లో ఆదుపు తప్పి డివైడర్‌ని ఢీకొని పక్కనే ఆపి ఉన్న టిప్పర్ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న డ్రైవర్‌కి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు స్పందించి క్షతగాత్రుడిని హైవే అంబులెన్స్‌లో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్‌కి ఎటువంటి అంత రాయం తలెత్తకుండా పోలీస్ హైవే సిబ్బంది త్వరితగతిన ట్రాఫిక్‌ని పునరుద్దరించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమాశంకర్ తెలిపారు.

## ఉత్తుత్తి పనులతో ఉత్తరకాల్వను దోచుకుతింటున్నారు

**కలిగిరి, జనవరి09, ప్రభాతవార్త;** అధికారులు నాయకులు కుమ్మక్కై ఉత్తరకాల్వనిదులను దోచుకు తింటు న్నారని కలిగిరి వైసిఎ ి నాయకు లుటౌన్ ప్రసిడెంట్‌బండారు మల్లికార్జు న,, కలిగిరి మండల జనసేనమండల పార్టీ అధ్యక్షులు బండారు లక్ష్మీ న్నారాయణ ఆరోపిస్తున్నారు. సోమ శిల ఉత్తరకాల్వపనులు అధికారులు అడావుడిగా జెసిపిలతో చెట్లు తొలగించే కార్యక్రమం మంగళవారం



మొదలు పెట్టారన్నారు. విషయం తెలుసుకున్న మేము కలిగిరిలోని వెంకనపాలెం ప్రాంతంలో ఉత్తరకాల్వ పనులను చూడడం జరిగిందన్నారు. అక్కడ సదరు డిపార్ట్ మెంట్ ఎఇ జెసిపిలతో కంపచెట్లను తొలగించే కార్యక్రమం చేస్తున్నారు. దానితో ఏగ్రాంటు కింద పనులు చేస్తున్నారని ఎఇని కోరగా 40లక్షల పనులు వచ్చినాయని అందువల్ల పనులు చేయడం జరుగుతుందన్నారు. పనులకు సంభందించి ఆర్డర్ కాపీచూపాలని తాము కోరగా అవి మీకు చూపాల్సిన పనిలేదు .కావలంటేకేసుపెట్టుకొండంటూ తమను దబాయించడం జరిగిం దన్నారు. అడ్డగోలుగా దోచుకోవడానికి ఇది ప్రజల సొమ్ముకదా ఏఆర్డర్ లేకుండా ఎలా చేస్తారంటే మీరు వెళ్లి కేసు ెట్టుకోండంటూ తపమైనే ఎదురు తిరిగారన్నారు. ప్రతి సంవత్సరం ఇదే తరరహాలో తూతూమంత్రంగా పనులు చేయడం లక్షలాది రూపాయలు అదికారులు నాయకులు కలసి దోచుకుతింటున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ ధనమంటే ప్రజాధనమే కదా! ప్రజా ప్రతినిదులు అడిగితే చెప్పే భాద్యత అధికారులపై లేదాఅంటూ వారు ప్రశ్నించారు. ఇవన్నీ అడిగినందుకు సదరు అధికారి అక్కడనుండి వెళ్లిపోవడం జరిగింద న్నారు. 40లక్షలరూపాయల పనులకు కనీసం ఏగ్రాంట్‌కిం నిదులు వచ్చాయి. ఎవరు సంభందిత పనులు చేఇస్తున్నారని అడిగితే మీకు చెప్పనవసరంలేదంటూ అక్కడినుండి వెళ్లిపోవడం మరింత అనుమానాలకు తావిస్తుందన్నారు. దీనిపై ఉన్నతాదికారులు లోతైన విచారణ చేచాల్సి ఉందన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, జనవరి 9ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మార్గశిర మాస మంగళవారం స్వామివారికి ఆలయ ప్రదాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో ప్రాతఃకాలమునే అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్యస్వామి, నందకుమార్‌స్వామి, తదితరులు ఉన్నారు

## జన్ బాగి దారి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ



**వింజమూరు, జనవరి9, ప్రభాతవార్త** : భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయమహాశిల్పం స్మృతివనం ఏర్పాటులో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ సుజనా, సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, ఈవో శ్రీనివాసరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులతో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా గణపం బాలకృష్ణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విజయవాడలో 125అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం స్మృతి తనంఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా జన్‌భాగీదారి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అంబేద్కర్ సేవలను ఆయన మేధావితనాన్ని దేశానికి తెలియజేసే విధంగా మండలస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్. రాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తుల బకాయిలు వెంటనే చెల్లించాలి

**చేజర్ల జనవరి 9 ప్రభాతవార్త** : ప్రభుత్వ ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు పెండింగ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్‌తో 36 గంటల పాటు విజయవాడలో ధర్నా చేస్తున్నామని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మాదాల రవిబాబు మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా చేజర్ల పోలీస్‌స్టేషన్‌లో యుటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రభుత్వం 18 వేల 96 కోట్లు పాతబకాయిలు ఉన్నాయని



ఉద్యోగస్తులకు సంబందించి డిఎలు, పిఆర్‌సి హరియర్స్ చెల్లించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మంత్రులు ఇచ్చిన హామి నెరవేర్చకపోవడంతో మరలా 36 గంటలు ధర్నా చేస్తున్నామని ఈ ధర్నాకు సహకరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్‌నాయకులు మండల అద్యక్షులు వెంకటకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం. రమణయ్య, గౌరవాధ్యక్షులు, ఎ సుబ్రమణ్యం, ట్రెజరర్ ఎ .ఎన్ బుజ్జియ్య తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రజా సంకల్ప యాత్రకు నేటితో ఐదేళ్ళు పూర్తి



**ఉదగయగిరి, జనవరి, ప్రభాతవార్త** : నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న వైయస్ విగ్రహం వద్ద జగనన్న ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి 5సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కేక్‌ను కట్‌చేసి, విగ్రహానికి పూలమాల వేసి పార్టీ ప్రజల సమక్షంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగన్ అనే ఒకేఒక్క వ్యక్తి రాష్ట్రంలో 55ఆత్మీయ సమ్మేళనాలు, 124భారీ బహిరంగ సభలు, 134నియోజకవర్గాల్లో నిర్వహించి 341రోజుల పాటు 2516గ్రామాల్లో పర్యటించి 3648కి.మీ దూరాన్ని ప్రజా సంకల్ప యాత్రగా తీర్చిదిద్దిన ఘనుడు అని కొనియాడారు. నేటితో ప్రజా సంకల్ప యాత్రచేపట్టి 5సంవత్సరాలు పూర్తిచేసుకుని ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సాధకబాధక విషయాలను సాధుకూలంగా విని అధికారం చేపట్టిన వెంటనే ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలను ప్రవేశపెట్టారని నేడు ఆ సంక్షేమ పథకాల వలనే ప్రజలు ఏ ఇబ్బంది లేకుండా ఒక మంచి సుపరిపాలనలో జీవిస్తున్నారని తెలిపారు. ప్రజా సంకల్ప యాత్ర వలన ప్రజలకు చేరువైన చరిత్రలోనే ఒకేఒక్క నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర చరిత్రలోగానీ, దేశ చరిత్రలో గానీ ఇంత సుదీర్ఘ పాత్ర నిర్వహించిన నాయకుడు లేడని రాబోయే రోజుల్లో కూడా ఎవరూ ఉండరని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునిపరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి వైసీపీ మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, మాజీఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ బాలిబోయిన శ్రీను, వైసీపీ నాయకులు అక్కి భాస్కర్‌రెడ్డి, ఉప్పుటూరి శ్రీను, జయసింహారెడ్డి, ఎస్‌దాని తదితరులు ఉన్నారు.

## రియాజ్‌ను పరామర్శించిన మేకపాటి



**ఉదగయగిరి, జనవరి, ప్రభాతవార్త** :ఉదయగిరి మండలంలోని వైసీపీ నాయకులైన ఎమ్ఎ రియాజ్‌ని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుని ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్.ఎ రియాజ్ గురించి పార్టీ నాయకులు తెలియపరచడంతో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన నివాసానికి పార్టీ నేతలతో కలిసి వెళ్లి వారి కుటుంబసభ్యుల మధ్య కాసేపు గడిపారు. అనంతరం ఆరోగ్య పరమైన ఏరకమైన ఇబ్బంది వచ్చినా తమకు తెలియజేయాలని ఆయన ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వైసీపీ పార్టీ కార్యకర్తలను, నాయకులకు, అభిమానులు పార్టీ ఎప్పటికి పోగొట్టుకోదని, ఉదయగిరి వైసీపీ కార్యకర్తలు మేకపాటి కుటుంబసభ్యులను ఎప్పుడూ తోడుం టామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, ఎస్‌దాని, జయసింహారెడ్డి, ఉప్పుటూరి హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదీవెన యాత్రకి బ్రహ్మరథం పడుతున్న ఉదయగిరి ప్రజలు



**ఉదగయగిరి, జనవరి, ప్రభాతవార్త** : ఉదయగిరి మండంలోని బీసీ కాలనీలో తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు నిర్వహిస్తున్న బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజాదీవెన యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బొల్లినేని రామారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో నెల్రవాడ వెంగమాంబ సన్నిధిలో నుండి ప్రారంభించిన ప్రజాదీవెన యాత్ర 10వ తేదీ బుధవారంతో ముగుస్తుందని ఆయన తెలియజేశారు. గత 11రోజులుగా సాగుతున్న ఈ యాత్రలో ప్రజల నుండి అపూర్వస్పందన వచ్చిందని స్వతంత్రంగా తమకు తాముగా ఎంతోమంది కుటుంబాలతో కలిసి కుల, మతాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఇది శుభపరిణామమని తెలిపారు. ప్రజాదీవెన యాత్రలో భాగంగా డోర్ టు డోర్ తిరుగుతున్న తనకి వైసీపీ పాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా ఇక్కడ జరగలేదని, తమ ప్రభుత్వంలో ఇచ్చిన ఇళ్ల, రోడ్లు, మంచినీటి కుళాయిలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. బీసీ కాలనీలోని సమస్యల గురించి ప్రజల చెబుతుంటే చాలా బాధగా ఉదని, 15రోజులకు ఒకసారి తాగునీరు వస్తున్నాయని తమ పరిస్థితి చాలా ఘోరంగా ఉందని వారు తెలిపారు. ఒక్క సిమెంట్ రోడ్డు కూడా వేయలేని వైసీపీ ప్రభుత్వం రాబోయే90రోజుల్లో గద్దె దిగక తప్పదన్నారు. స్వచ్ఛంధంగా మహిళలు, యువకులు తనవెంట నడుస్తుంటే వారికి తెలుగుదేశం పార్టీపై ఉన్న నమ్మకం చంద్రబాబునాయుడుపై ఉన్న అభిమానం చాలా సంతోషానిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోనే యర్రగుడ్ల ఆనందరావు తన కుటుంబసభ్యులతో పాటు మరో 30మందితో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి టిడిపి మండల కన్వీనర్ చింత బయన్న, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పెంచల్‌బాబుయాదవ్, ఓబుల్‌రెడ్డి, చింతబోయిన శివ, నల్లిపోగు రాజా, నల్లిపోగు నరసింహులు, బొజ్జా నరసింహులు, ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంతకాల సేకరణ



**ఉదయగిరి, జనవరి9, ప్రభాతవార్త** :ఉదయగిరి మండలంలోని వెంగళరావ్ నగర్ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథ్యం నిర్వహించిన తిరుపతయ్య మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు వెంగళరావ్ నగర్ గ్రామ సచివాలయం నందు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించామని, ఈ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఈ నెల 19వ తేదీ విజయవాడలోని స్వరాజ్ మైధానంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతులమీదుగా 125అడుగుల భారీ విగ్రహాన్ని ఆవిష్కరించబోవడం చాలా గొప్పవిషయమని తెలిపారు. అందబేద్కర్ ఆశయాలను, విధి విధానాలకు జగనన్న ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందని ఆయన గౌరవానికి గుర్తుగా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయమార్గంలో నడుస్తానని ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేసి సంతకాలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలినేనిపాలెంలో మండల స్థాయి క్రికెట్‌టోర్నమెంట్

**వలేటివారిపాలెం జనవరి 9, ప్రభాతవార్త** : మండలంలోని పోలినేనిపాలెంలో సంక్రాంతి సందర్భంగా మండలస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. 10వార్డు మెంబరు ఎండ్లూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలలో నెగ్గిన వారికి ప్రథమ బహుమతిగా రూ. 15వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 10వేలు అందచేయనున్నారు. ఆసక్తి, అర్హత గల క్రీడాకారులు తమ టీం వివరాలను ఈ నెల 12వ తేదీలోపు కమిటీ వారివద్ద తమ వివరాలను నమోదుచేసుకోవాలని నిర్వహకులు సూచిస్తున్నారు. ఇందుకోసం రూ. 500ల ఎంట్రీ ఫీజుచెల్లించాల్సి ఉంది. పూర్తి వివరాలకు 8790086658/ 7093803865 అను సెల్ నంబర్లలో సంప్రదించాలని నిర్వహకులు సూచిస్తున్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వలేటివారిపాలెం జనవరి 9, ప్రభాతవార్త** : మండలంలోని చుండి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం పాక్షికంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుంది. 167బి నేషనల్ హైవే నిర్మాణ పనులుకుగానూ పాత విద్యుత్ లైను ఆటంకంగా ఉండడంతో నూతన విద్యుత్‌లైన్ ఏర్పాటు చేస్తున్నారు. దీంతో చుండి అయ్యవారిపల్లె, రామలింగాపురం, పోలినేనిచెరువు, కాకర్లపాలెం, మాలకొండ, గరుగుపాలెం గ్రామాలలో ఉదయం 9గం॥ నుంచి మధ్యాహ్నం 2గం॥ల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ మధుబాబు తెలిపారు.

## సామాజిక న్యాయంపై సంతకాల సేకరణ



**బిట్రగుంట, జనవరి 9 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో మంగళవారం సామాజిక సమత సంకల్పంలో భాగంగా సామాజిక న్యాయం పాటిస్తామని ప్రజలతో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎండివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్‌లు సామాజిక న్యాయంపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమసమాజంలో ప్రతి ఒక్కరు సమానమైన భావన కలిగి వుండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్రా

**బిట్రగుంట, జనవరి 9 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఈ నెల 10వ తేది నుండి ఆడుదాం ఆంధ్రాలో భాగంగా మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. ఈ పోటీలు రైల్వే ఇన్స్ టిట్యూట్ గ్రౌండ్ నందు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు విజయదీపికలు పంపిణీ



**బిట్రగుంట, జనవరి 9 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం 10వ తరగతి విద్యార్థులకు విజ య దీపిక మెటీరియల్‌ని గ్రామ సర్పంచ్ గందూరు మంజుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయ దీపిక ద్వారా విద్యార్థులందరూ అభ్యసించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో తీసుకొచ్చిన మార్పుల వల్ల పరీక్షా ఫలితాలలో మెరుగైన అభివృద్ధి సాధిస్తున్నారని ఆమె చెప్పారు. ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్నేహ, ఫ్రెండ్లీ యూత్‌లకు రూ.10 లక్షలు అందజేసిన పసుపులేటి



**కావలి రూరల్, జనవరి 9 ప్రభాతవార్త** సంక్రాంతి సంబరాలు, కావలి కల్వవల్లి అమ్మలుగన్న అమ్మ శ్రీ కళుగోళ శాంభవి అమ్మవారి ఉత్స వాలను పురస్కరించుకుని పసుపులేటి సుధాకర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ఆధ్వర్యంలో ఆయన సతీమణి పసుపులేటి సుగుణమ్మ స్నేహ యూత్, ఫ్రెండ్లీ యూత్ సభ్యులకు పది లక్షల రూపాయలు అందజేశారు. స్నేహ యూత్ ఆధ్వ ర్యంలో కావలి పెద్దపవని బస్టాండ్ వద్ద వున్న శ్రీ వెంకటేశ్వర థియేటర్ వద్ద నిర్వహిస్తున్న సంక్రాంతి సంబ రాలకు 5 లక్షల రూపాయల విరా ళాన్ని, అలాగే ఫ్రెండ్లీ యూత్ ఆధ్వర్యంలో స్థానిక సాయిమహల్ సెంటర్ వద్ద నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలకు 5 లక్షల రూపాయలు సుగుణమ్మ అందజేశారు. అమ్మవారి ఉత్స వాలు అత్యంత వైభవంగా జరిపించాలని పసుపులేటి సుగుణమ్మ కోరారు. స్నేహ యూత్, ఫ్రెండ్లీ యూత్ నిర్వా హకులు పసుపులేటి సుధాకర్‌కు, సుగుణమ్మలకు కృతజ్ఞతలు తెలిపి అమ్మవారి ఉత్స వాలకు హాజరుకావాలని ఆహ్వానించారు.

## తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలలో విశేష ఆదరణ



**బుచ్చి జనవరి 9 ప్రభాతవార్త** వైసిపి పాలన పట్ల ప్రజలు విసిగి పోయారని తెలుగుదేశం పట్ల ప్రజల విశేష ఆదరణ చూపుతున్నారని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ పరిధిలోని వవ్వేరు గ్రామంలో ప్రతి అడుగు ప్రజల కోసం 82 వరోజు చేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు వైసిపి హయాంలో గ్రావిల్ దో పిడి,ఇసుక దోపిడి,గంజాయి మాఫియా పెరిగి పోయాయని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా వెనుకబడిందని ఆయన విమర్శించారు. ప్రజలు సమస్యలతో సతమతమౌతున్నారని విమర్శించారు. గతంలో తెలుగుదేశం హయాంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకో వడం జరిగిందని చెప్పారు. కొంతమంది ప్రజలు పెన్షన్ రాలేదని,మరికొంతమంది రోడ్లు వేయలేదని చెబుతు న్నారని అన్నారు. టిడిపిని గెలిపిస్తామని సమస్యలు పరిష్కరించమని కోరుతున్నారని అన్నారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోవూరు షుగర్ ప్యాక్టరీని విస్మరించారని ఆయన ఆరో పించారు.అలాగే ఇఫ్కోసెజ్‌లో పరిశ్రమలు తేలదని అన్నారు. ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి అన్ని విధాలా మోసపోయారని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మమేమకమై వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బత్తల హరికృష్ణా,తాళ్ల నరసింహస్వామి, జొన్న వాడ సర్పంచ్ పెంచలయ్య, యువత నాయకులు కె.కిషోర్, మైనార్టీనాయకులు షేక్ .జాపర్, ఖాజామొ హుద్దీన్, జాకిర్, వవ్వేరునాయకులు జొన్నలగడ్డ శివప్రసాద్, కంచర్ల మురళీ చౌదరి, కంచర్ల వెంకటం ̆మణయ్య చౌదరి, అల్లం నరేష్,ఎం .మహేంద్ర, కర్లపూడి వెంకటేశ్వర్లు నాయుడు, మేకా మస్తాన్‌నాయుడు, రాజమ్మ, వింజం మహేష్‌నాయుడు, వల్లూరు శ్రీనివాసులు, పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి జాతీయ అధికార ప్రతినిధి రవిచంద్రారెడ్డిని సత్కరించిన వట్టిగుంట



**కావలి రూరల్, జనవరి 9 ప్రభాతవార్త** నెల్లూరు నుండి తాడేపల్లి వెళ్తూ మార్గమధ్యంలోని కావలి పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కనుమూరు రవిచంద్రారెడ్డిని మంగళ వారం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి యువసేన కావలి పట్టణ మాజీ కార్య దర్శి వట్టిగుంట మధుబాబుచౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూలబొకె, నూతన సంవత్స ర క్యాలెండర్ అందజేసి దుశ్సా లువతో ఘనంగా సత్కరించారు.

## ఆదరణ కేంద్రానికి ఫ్యాన్ వితరణ

**బిట్రగుంట, జనవరి 9 ప్రభాతవార్త** ప్రకాశం జిల్లా ఉప విద్యాశాఖాధికారి జె.అనితారోజ్‌రాణి, మురళి మోహన్ దంపతులు తమ వివాహ వార్షికోత్స వం సందర్భంగా బోగోలు మండలం ముంగమూరు ఆదరణ కేంద్రంలో మంగళవారం అనాథ బాలబాలికలకు బట్టలు, ఫ్యాన్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా అనిత రోజ్‌రాణి మాట్లాడుతూ ఆదరణ కేంద్రానికి తన వంతు సహకారం ఎల్లప్పుడు వుంటుందని తెలిపారు. ఆదరణ కేంద్రం నిర్వాహకులు కె.సింహాద్రి, భవానీలు చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్రం నిర్వాహకులు సింహాద్రి, భవానీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై రూ. 13లక్షల కోట్ల అప్పు

**నెల్లూరు జనవరి 9, ప్రభాతవార్త-వైద్యం** జగన్ అధికారంలోకి వచ్చిననాటి నుండి ఇప్పటి వరకు మనపై రూ.13 లక్షలకోట్ల అప్పును మన నెత్తి మీద మోపిన ఘనుడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. మంగళవారం నగరంలోని 10వ డివిజన్ ఉస్మాన్ సాహెబ్‌పేటలో బాబుష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షుడు కాకర్ల తిరుమలనాయుడు, నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆటోడ్రైవర్లు తిడుతున్నారని, ఒక చేత్తో ఇచ్చి రెండో చేత్తో లాక్కుంటున్నారంటున్నారని తెలిపాడు. ఇవ్వడం ఎందుకు లాక్కోవడం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. అసెంబ్లీలో చర్చించి ప్రజలకి ఏమి అవసరమో చేయడానికే ప్రభుత్వం ఉండేదన్నారు. ప్రభుత్వం మనుగడ సాగించాలంటే ఇన్‌కమ్‌ట్యాక్స్ తోనేనని అది రాకపోతే ప్రభుత్వం ఏమి చేయలేదన్నారు. ఇన్‌కమ్‌ట్యాక్స్ రావాలంటే పరిశ్రమలు నెలకొల్పాలని వైసీపీ నేతల దెబ్బకి వచ్చిన పరిశ్రమలు వెనక్కి వెళ్ళిపోయాయని నారాయణ ఆరోపించాడు. రాష్ట్రంలో ఈ నాలుగేళ్ళలో టూరిజం అభివృద్ధి అనేది లేదన్నారు. ప్రజలపై రూ.13లక్షలకోట్ల అప్పు తీరాలంటే చంద్రబాబు మాత్రమే తీర్చగలడని ఆయన పేర్కొన్నారు. ఇతర దేశాల నుండి పరిశ్రమలను తీసుకొచ్చిందే చంద్రబాబేనని గుర్తుచేశాడు. అవి రావడం వల్లే ఇన్‌కమ్‌ట్యాక్ వృద్ధైందన్నారు. తద్వారా 2014 నుండి 2019వరకు ఎలాంటి భారాన్ని ప్రజలపై పన్నులు మోపాలేదన్నారు. కరంటు చార్జీలు కూడా పెంచలేదన్నారు. 132 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన వాటిని అమలుచేసిన ఏకైక ప్రభుత్వం టీడీపీయేనన్నారు. నగరంలో ఎన్టీఎన్‌రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్‌వాటర్, నెక్లెస్‌రోడ్డు, పార్కులు, అన్నాక్యాంటీన్లు, ఏసీ బస్టాండ్లు లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశామని పొంగూరు తెలిపారు. హైదరాబాద్ అంత అభివృద్ధి జరిగిందంటే దానికి ప్రధానం కారణం చంద్రబాబేనన్నారు. పరిశ్రమలు రావాలంటే మరలా చంద్రబాబునాయుడు, టీడీపీ అధికారంలోకి రావాలని, తాము ప్రజలకి సుపరిపాలన అందిస్తామన్నారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, కాకర్ల వెంకట్రావు, దాసరి మల్లిఖార్జునరావు, మేరం శ్రీనివాసులుయాదవ్, కోట నరేష్, రవి, సురేష్, బిఎల్ఏ శ్రీమన్నారాయణ, కోట శ్రీనివాసులు, గురుప్రసాద్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



**సైదాపురం, జనవరి 9, ప్రభాతవార్త** మండల పరిధిలోని రాగనరామాపురం, తిప్పిరెడ్డిపల్లి గ్రామంలో మండల అధికారులు వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. వ్యవసాయశాఖాధికారిణి హైమావతి రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్, పీఎం ప్రణం వంటి పథకాలపై అవగాహన తెలిపారు. అదే విధంగా ఏపీఎం రాధమ్మ మహిళల కొరకు ప్రవేశపెట్టిన జల జీవన్ మిషన్, వీపీఆర్‌పీ సర్వే, పీఎం జేజేబీవై, పీఎం ఎస్‌బీవై వంటి పథకాలపై మహిళలకు అవగాహన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీకేఎన్ హెచ్‌పీ గ్యాస్ అధినేత పార్థసారది, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అభివృద్ధి శాలాఫలకం ధ్వంసం



**కోవూరు, జనవరి 9ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీవాణి కాలనీలో 2018 వ సంవత్స రంలో అప్పటి పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి కార్యక్రమాలు ఆవిష్కరించిన శిలాఫలకాన్ని సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో ధ్వంసం చేసి చెత్తకుప్పలో పడవేశారని ఈ మేరకు పోతిరెడ్డిపాలెం గ్రామ దత్తత నాయకుడు తిరుమూరు అశోక్‌రెడ్డి మంగళవారం కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో పోలీసులు చొరవ తీసుకుని ధ్వంసం చేసిన వారిని పట్టుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెడతానని ఎస్సై వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, జొన్నవాడ దేవస్థానం మాజీ సభ్యులు బాలరవి, మాజీ కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, మాజీ సర్పంచ్ ప్రసాద్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## జీతాలు ఇవ్వకపోతే ఎలా బతకాలి



**కోవూరు, జనవరి 9ప్రభాతవార్త :** కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో కార్మిక ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి ఈ ప్రభుత్వం గత 10 సంవత్స రాలుగా జీతాలు ఇవ్వకపోతే వారు ఎలా జీవించాలని సీఐటీయూ నాయకులు దయాకర్, మల్లికార్జున్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం షుగర్ ఫ్యాక్టరీ ఎదుట తమకు రావాల్సి న జీతబత్యాలు, బకాయిల కోసం షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న నిరసన దీక్షలు మంగళవారంకు మూడవరోజుకు చేరుకున్నాయి. ఇప్పటికే ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి, మంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేదన్నారు. ఇప్పటికే కనీస వేతనాలు లేక 67 మంది కార్మికులు చనిపో యారన్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కార్మిక ఉద్యోగులు కుటుంబ పోషణ లేక నరకయాతన పడుతున్నరన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మిక ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి పడుగుపాడు పంచాయతీలో టోల్‌ఫ్రీ ఏర్పాటు




**పడుగుపాడు (కోవూరు), జనవరి 9ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీకి సంబంధించి మంగళవారం చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీలో తాగునీరు , పారిశుధ్యం, వీధి దీపాలకు సంబంధించి సమస్యల పరిష్కారానికి గానూ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్‌ను కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పడు గుపాడు పంచాయతీ ప్రజలకు సంబంధించి ఈ విధమైన సమస్యల పరిష్కారానికి పాలకవర్గం, నాయకులు ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్ 9117499117 ను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లన్నారు. అంతకుముందు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిధులు రూ. 5 లక్షలతో ఈ కాలనీలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అదేవిధంగా 4 లక్షల వ్యయంతో ఇదే కాలనీలో నిర్మాణం చేయడబోయే కమ్యూనిటీ రచ్చబండకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జడ్పీటీసీ సభ్యులు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి డీఎల్‌డీప డైరెక్టర్ దినేష్‌రెడ్డి , జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, రైల్వే బోర్డు మాజీ సభ్యులు ఎస్‌కే షాజహాన్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్ బాషా, జలజీవన్ మిషన్ డైరెక్టర్ రాధాకృష్ణ సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, రాష్ట్ర బొంది లి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్లో, ఉప సర్పంచ్ మోషా ప్రసాద్,, పెద్ద సంఖ్యలోనాయకులు, కార్యకర్తల ఉన్నారు.

## అంబేద్కర్ ఆశాయాలు సాధిస్తామంటూ సంతకాల సేకరణ

**రాపూరు,జనవరి 9ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా సామాజిక న్యాయమార్గంలోనడుస్తామన్న ప్రతిజ్ఞకు మద్దతుగా మంగళవారం రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యలయంలో నాయకులు,ప్రజాప్రతినిధిలు,అధికారులు సంతకాల కార్యక్రమం నిర్వహించారు. రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అంబేద్కర్‌స్మృతివనం ప్రారంభం సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో బాగంగా ఈ సంతకాల సేకరణ కార్యక్రమంనిర్వహించినట్లు యంపీడీఓ అప్పాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపీపీ ఇసళ్ల సూర్యప్రకాష్,యంపీడీఓ కార్యలయం సిబ్బంది, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఉచితంగా కార్పోరేట్ వైద్యం

**గోనుపల్లి(రాపూరు),జనవరి 9ప్రభాతవార్త** జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్టంలోని అర్హులైన వారందరికి కార్పోరేట్ స్థాయి వైద్యం ఉచితంగాకార్పోరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నట్లు రాపూరు మండల వైసిపి కన్వినర్ పాపకన్ను దయాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాపూరు మండలంలోని గోనుపల్లి గ్రామంలో జగనన్న సురక్ష 2 వైద్య శిభిరం గ్రామసర్పంచ్ గోతాటి నారాయణమ్మ ఆధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాగంగా నిపుణులైన వైద్యులుప్రజలకు ఆరోగ్య పరిక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన దేవస్థానంమాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డి,కండే శినయ్య,వైసిపి నాయకులు దుగ్గరెడ్డి నారసింహా రెడ్డి,రాపూరు సిహెచ్‌సి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ జి. నర్మదా దేవి,వేపినాపి పిహెచ్‌సి సిబ్బంది,గ్రామ సచివాలయం సిబ్బంది వున్నారు.

## ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయండి

**వరికుంటపాడు,జనవరి 9,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయడం కోసం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రిడా పోటీలు బుధవారం నుండి మండల స్థాయి లో జరుగుతాయనీ ఎంపిడిఓ చేవూరి.శ్రీదేవి తెలిపారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వెనుక వైపు ఉన్న ఆట స్థలంలో ఉదయం 9 గంటలకు పోటీలను ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారన్నారు.కావున మండలంలోని ఎంపిపి,జెడ్పిటీసి సభ్యుడు,సొసైటి అధ్యక్షులు,ఎంపిటిసి సభ్యులు ,సర్పంచ్‌లు,వార్డు మెంబర్లు ,అధికారులు తప్పక పాల్గోనాలనీ ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి కోరారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా నాగిరెడ్డి ప్రదీప్‌కుమార్



**నెల్లూరు జనవరి 9, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా నాగిరెడ్డి ప్రదీప్‌కు మార్‌రెడ్డిని నియమించినట్లు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి మంగళవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీజిల్లా కేంద్ర కార్యాలయంలో నాగిరెడ్డికి నియామకపత్రాన్ని అందించాడు. సీనియర్ నాయకుడు మాల్యాద్రి, కట్టా వెంకటరమణ, గడ్డం విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగులకు ఉచిత వైద్యశిబిరం



**నెల్లూరు జనవరి 9, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలోని ఎంఎస్ఆర్ స్పాస్టిక్‌సెంటర్ (మానసిక దివ్యాంగుల కేంద్రం) లో చిన్నారులకు మంగళవారం ఉచిత వైద్యశిబిరం జరిగింది. 60మంది మానసిక దివ్యాంగ పిల్లలకు వైద్యపరీక్షలు చేసి, అవసర మైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యామిని న్యూరాలజీ, న్యూరోకేర్ సెంటర్ డాక్టర్ యామిని, దాసరి రాజేంద్రప్రసాద్, ఎన్ బలరామయ్యనాయుడు, గురునాధరావు, ఏఓ చంద్రశేఖర్‌రావు, జివి రవికుమార్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా పోట్లూరి విజయలక్ష్మి



**నెల్లూరు జనవరి 9, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా పోట్లూరి విజయలక్ష్మిని నియమించినట్లు మంగళవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విజయలక్ష్మికి నియామకపత్రాన్ని అందచేశాడు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కార్యాలయ కార్యదర్శి ప్రసన్నలక్ష్మి, ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రెయిన్‌బోస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**బుచ్చి జనవరి 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం రెయిన్‌బో స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్దులు బోగిమంటలు వేశారు.రంగవల్లులు తీర్చిదిద్దారు. ఉపాధ్యాయులు ఉట్టికొట్టారు.కోలహలంగా పాటలు పాడుతు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిట్టిబాబు మాట్లాడుతుసంక్రాంతి అంటే పల్లెసీమలు గుర్తుకు వస్తాయని అన్నారు. గ్రామాలలో పిండి వంటలు,హరిదాసులు,గొబ్బెమ్మలుయువకుల ఆటలపోటీలు ఎంతో కోలహలంగా ఉంటాయని చెప్పారు. చిన్నతనం నుండే విద్యార్దులకు మన పండుగలు,సాంప్రదాయాలు, సంస్కృతులు తెలియజేయాలనే ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు, విద్యార్దులకు, విద్యార్దుల తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సచివాలయాన్ని తనీఖి చేసిన తహసిల్దారు



**సీతారామపురం జనవరి 9 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సీతారామపురంలోని బిట్.1 సచివాలయం ను తహసిల్దారు ఎం.వికె సుధాకర్‌రావు ఆఖస్మికంగా తనీకి చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు సచివాలయం సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు .సిబ్బంది బయోమెట్రిక్ హాజర్ విధిగా వేయాలని డ్రస్‌కోడ్ తప్పక పాటించాలని సూచించారు.ప్రతి రోజు సాయింత్రం మూడు గం టల నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.అలాగే ప్రజలకు అందుబా టులో ఉంటు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. పలు సమస్యలపై సచివాలయాలకు వస్తున్న ప్రజ లు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కున్నారు.అనంతరం పలు రిజిష్టర్లు పరిశీలించి సిబ్బం దికి తగు సూచనలు సలహాలు అందించారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,విఆర్ఒ మనోహార్, పంచాయితీ సెక్రటరీ గోవర్ధన్‌రెడ్డి,సచివాలయం సిబ్బంది పాల్గోన్నారు.

## గ్లోబల్ స్కూల్ సంక్రాంతి సంబరాలు



**బుచ్చి జనవరి 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని గ్లోబల్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలందరు సాంప్రదాయ దుస్తులతో అలరించారు. బోగి మంటలు వేసి నృత్యాలు చేశారు. చిన్నారులు గొబ్బెమ్మలు ,హరిదాసుల వేషదారణలు వేశారు. పాఠశాల ప్రాంగణం ఉపాధ్యాయులు, విద్యార్దులతో కోలహలంగా కనిపించింది. కరస్పాండెంట్, ఉపాధ్యాయులు విద్యార్దులకు సంక్రాంతి యొక్క విశిష్టతను గురించి వివరించారు.

## ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి..



**వరికుంటపాడు,జనవరి 9,ప్రభాతవార్త :** ఎన్నికల్లో ఉపయోగించే ఈవీఎంలు,వివి ప్యాట్‌లపై బిఎల్వోలు తప్పక అవగాహన కలిగివుండాలని తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున అన్నారు.మంగళవారం స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలో బిఎల్వోలకు ఈవీఎంలు,వివి ప్యాట్ లు వినియోగించడం పై అవగాహన కల్పించారు.బూత్‌లోకి ప్రవేశం,ఓటు వేయడం ,ప్రిసైడింగ్ అధి కారి బ్యాలెట్ ను సిద్దంగా ఉంచే విధానాన్ని వివరించారు.ఈ సందర్బంగా ఆయన మట్లాడుతూ బిఎల్వోలు ఈవీఎంలపై అవగాహన కలిగివుండి,ఓటర్ల కు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమములో ఈవీఎంల ప్రత్యేకాధికారి సురేష్,బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పేద వృద్ధ ఆర్యవైశ్య దంపతులకు 35 వేలు ఆర్థిక సహాయం

కావలి, జనవరి 9 ప్రభాతవార్త కావలి పట్టణం 33వ వార్డులో నివసిస్తున్న పెసల సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులకు ఆ వార్డు ఇన్‌చార్జ్, వైసిపి నేత అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం అమరా ఎసి కళ్యాణమండపంలో 35 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా అమరా మాట్లాడారు. నిరుపేద సత్యనారాయణ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారన్నాను. కుటుంబపోషణ కూడా కష్టతరంగా మారిందన్నారు. కొంతమంది ఆర్యవైశ్యుల ఆర్థిక సహాయంతో 35 వేల రూపాయలు అందజేసి ఆదుకోవడం జరిగిందన్నారు. ఆర్థిక సహాయం అందజేసిన వారందరికి అమరా ధన్యవాదాలు తెలిపారు.

## నగరంలో పలుచోట్ల విద్యుత్‌కి అంతరాయం

**నెల్లూరు జనవరి 9, ప్రభాతవార్త-వైద్యం** నగర నియోజకర్గంలో బుధవారం కిసాన్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో రోడ్డు వెడల్పులో భాగంగా విద్యుత్‌లైన్లను మార్చుతున్న కారణంగా కిసాన్‌నగర్, వేణుగోపాల్‌నగర్, ప్రశాం తినగర్, 3వమైలు, సాధవారిపాలెం, డిఎస్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 10గంటల 30 నిమిషాల నుండి మ ధ్యాహ్నం 2గంటల వరకు మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు, దీనిని దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాలలోని వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏ సోమశేఖర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

